జమునా నగర్‌లో ప్లాస్టిక్ వేస్టేజ్‌తో తయారు చేసిన టైల్స్‌ను పరిశీలిస్తున్న అధికారులు

సూర్యాపేట పారిశుధ్య విధానం ఆదర్శనీయం

- మున్సిపాలిటీ కమిషనర్లు
- రెండోరోజు ప్లాస్టిక్ వేస్టేజ్‌తో టైల్స్ తయారీ పరిశీలన

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 25 : సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణలో సూర్యాపేట మున్సిపాలిటీ పారిశుధ్య విధానం ఆదర్శనీయమని పలు మున్సిపాలిటీల కమిషనర్లు అన్నారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణ విధానాన్ని రాష్ట్ర పురపాలక శాఖ ఆదేశాల మేరకు శుక్రవారం రెండోరోజు ఖమ్మం జిల్లా మధిర, వైరా, సూర్యాపేట జిల్లా కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, తిరుమలగిని మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పుల్లారెడ్డి చెరువు పక్కన సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించి మురికినీటిని శుద్ధి చేసే విధానాన్ని అధ్యయనం చేశారు. అనంతరం బాలెంల డంపింగ్ యార్డును సందర్శించి సెమీ ఆటోమీటర్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ గురించి తెలుసుకునారు. మిక్స్‌డ్ చెత్త సెగ్రిగేషన్ చేసే విధానం, వేరు చేసిన తరువాత చెత్తను స్టోరేజ్ చేసే విధానాన్ని పరిశీలించారు. అలాగే జమునా నగర్ డంపింగ్ యార్డులో తడి, పొడి చెత్త వేరు చేసి సేంద్రీయ ఎరువు తయారీ, వానపాముల ఉత్పత్తిని అధ్యయనం చేశారు. పాలథీన్ బ్యాగులను శుద్ధి చేసి గ్రైండింగ్ అనంతరం షడ్డర్ మిషన్ ద్వారా ప్లాస్టిక్ ముడి పదార్థాన్ని తయారు చేసి టైల్స్, ఇటుకల తయారీ విధానాన్ని పరిశీలించారు. అలాగే ముడి పదార్థాన్ని పైపుల తయారీకి విక్రయించడం ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం సమకూరుతుందని చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమిషనర్ బి.శ్రీనివాస్ వివరించారు. కార్యక్రమంలో వైరా కమిషనర్ చింతా వేణు, మధిర –సంపత్, కోదాడ –రమాదేవి, హుజూర్‌నగర్ –యాకూబ్ పాషా, తిరుమలగిరి –బుచ్చిబాబు, నేరేడుచర్ల –అశోక్‌రెడ్డి, మున్సిపల్ డీఈ సత్యరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ సురేశ్, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బూర సతీశ్, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ట్రయల్ వేస్తానని చెప్పి బైక్‌తో పరార్

- ఘరానా మోసగాడు అరెస్టు

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 25 : సెకండ్ హ్యాండ్ ద్విచక్రవాహన దారుల వివరాలు కనుక్కొని ట్రయల్ వేస్తానని చెప్పి బైక్‌లతో ఉడాయిస్తున్న అంతర్ రాష్ట్ర ఘరానా మోసగాడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు పట్టణ సీఐ రాజశేఖర్ శుక్రవారం తెలిపారు. వివరాలు.. ఆంధ్రా రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా మచిలీపట్నానికి చెందిన విన్నకోట సాయి కుమార్ ఇదే పనిమీద తిరుగుతుంటాడు. ఆగస్టు 7న హన్మకొండ వెళ్లిన సాయి అక్కడ నుంచి జనగామకు రాపిడో ద్వారా టీఎస్07 కేబీ3001 నంబర్ గల బైక్‌ను బుక్ చేసుకున్నాడు. మార్గ మధ్యంలో రైడర్‌ను బురిడీ కొట్టించి బైక్ చోరీ చేయాలని నిర్ణయం తీసుకున్నా.. జనగామ వెళ్లే వరకు కుదరలేదు. అదనంగా రూ.వెయ్యి ఇస్తానని నమ్మించి జనగామ నుంచి సూర్యాపేట వరకు డ్రాప్ చేయాలని ఒప్పించి పట్టణం వరకు తీసుకొచ్చాడు. కొత్తబస్టాండ్ వద్దకు రాగానే మాటల్లో పెట్టి మెడికల్ షాపులో మందులు తెమ్మని రాపిడో రైడర్‌ను పంపి.. బైక్‌తో సాయి కుమార్ పరారయ్యాడు. బొంగుళూరు, ఇబ్రహీంపట్నం, యాదగిరిగుట్ట పట్టణాల్లో బైక్‌పై తీరుగుతూ పలు మోసాలకు పాల్పడ్డాడు. ఈ మేరకు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు శుక్రవారం సూర్యాపేట బస్టాండ్ పరిధిలో బైక్‌పై తిరుగుతున్న సాయి కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. సాయికుమార్ వద్ద నుంచి హోండా యాక్టీవా బైక్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపారు. నిందితుడిపై ఇదివరకే సుమారు 50 ద్విచక్ర వాహనాల చోరీ కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఓఎల్ఎక్స్‌లో ద్విచక్ర వాహనాల వివరాలు కనుక్కొని ట్రయల్ వేస్తానని చెప్పి బైక్ చోరీ చేసేవాడని పేర్కొన్నారు. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సూర్యాపేట ఎస్ఐ గోపికృష్ణ, కుశలవ, హెడ్ కానిస్టేబుల్స్ కరుణాకర్, కృష్ణ, సైదులు, సిబ్బంది శివ, మధును ఉన్నతాధికారులు అభినందించారు.

పాఠశాలల ఆకస్మిక తనిఖీ

మీగడంపహాడ్ తండా ఎంపీపీఎస్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ ఇంజమూరి కాటయ్య

పాలకవీడు, అక్టోబర్ 25 : మండలంలోని మీగడం పహాడ్‌తండా, హన్మయ్యగూడెం, రాఘవపురం ఎంపీపీఎస్‌లను మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజన ఏర్పాట్లు, అభ్యసన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం అదర్శ పాఠశాలలో జరుగుతున్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని ఉపాధ్యాయులను కోరారు.

పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించాలి : ఎంఈఓ

వాటర్ ప్యూరిఫైడ్ ప్రారంభిస్తున్న ఎంఈఓ ఛత్రూనాయక్

గరిడేపల్లి, అక్టోబర్ 25 : ప్రభుత్వ పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంఈఓ పానుగోతు ఛత్రూనాయక్ అన్నారు. మండలంలోని కట్టకొమ్ము తండా ప్రాథమిక పాఠశాలకు మంజూరైన వాటర్ ప్యూరిఫైయర్, శానిటేషన్ యంత్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం కే.శివయ్య, గ్రామస్తులు బాణోతు వెంకన్న, అంగన్‌వాడీ టీచర్ పద్మ, రాజమ్మ, ఉపేందర్, నరేశ్, శిరీశ్ తదితరులున్నారు.

పానుగోడు రిజర్వాయర్‌లో గుర్తుతెలియని మృతదేహం

గరిడేపల్లి, అక్టోబర్ 25 : మండల పరిధిలోని పానుగోడు రిజర్వాయర్‌లో శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. మృతుడికి 25 నుంచి 30 ఏండ్ల వయస్సు ఉంటుందని, కుడి చేయి, కాల్కి రాగి కడియం ఉందని పోలీసులు తెలిపారు. వివరాలు తెలిసిన వాళ్లు 87126 86053 నంబర్‌ను సంప్రదించాలని ఎస్ఐ చలికంటి నరేశ్ పేర్కొన్నారు.

నేడు ఉపాధిహామీ సోషల్ ఆడిట్

చిలుకూరు, అక్టోబర్ 25 : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నేడు ఉపాధిహామీ సోషల్ ఆడిట్ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గిరిబాబు, ఏపీఓ నిర్మల శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు ఉపాధి పనులకు అయిన ఖర్చు రూ.4.34కోట్లపై ఆడిట్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333978.
NLG-NT-98842

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తుంగతుర్తి : 9182777638

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జడ్పీ సీఈఓ అప్పారావు
- చింతలపాలెంలో పెరుగుతున్న డయేరియా
- నీటి కాలుష్యాన్ని గుర్తించి సరఫరా నిలిపివేత
- ట్యాంకర్ల ద్వారా అందజేత

చింతలపాలెం, అక్టోబర్ 25 : మండల కేంద్రంలో అతిసార వ్యాధిగ్రస్తులు పెరుగుతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జడ్పీ సీఈఓ అప్పారావు అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారులు శుక్రవారం మండల కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ మాట్లాడుతూ గ్రామంలో బోర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతుందని, కొన్ని బోర్లలోని నీరు కలుషితం జరిగినట్లుగా శ్యాంపిల్స్ ద్వారా తేలిందన్నారు. ఆ బోర్ల నుంచి నీటి సరఫరాను నిలిపి వేసి పూర్తి నివేదిక వచ్చే వరకు ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీళ్లు అందజేస్తామని తెలిపారు. అదే విధంగా డయేరియా నియంత్రణకు వ్యక్తిగత శుభ్రత ప్రాముఖ్యమన్నారు. మండల కేంద్రంలో ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. గ్రామంలో 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. శుక్రవారం డయేరియా లక్షణాలున్న కేసులు 6 నమోదయ్యాయని అందులో 10 ఏండ్ల బాలిక ఉండగా దగ్గరుండి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. వాంతులు, వీరేచనాల వంటి లక్షణాలుంటే వెంటనే దవాఖానకు రావాలని సూచించారు. సర్వేలైన్స్ జిల్లా అధికారి షేక్ నాజియా మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ కాచి వడబోసిన నీటిని తాగాలని సూచించారు. ఆరోగ్యం పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని, తాత్కాలిక దవాఖానలో అన్ని మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. డీపీఓ కె.నారాయణరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈలు అరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, డీఈలు అభినయ్, నాగబాబు, తాసీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

డయేరియా బాధితురాలిని పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

చింతలపాలెంలో నీటి లీకేజీని పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ అప్పారావు

రికవరీ ఫోన్లు అందజేత

బాధితులకు రికవరీ ఫోన్లు అందిస్తున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

కోదాడ రూరల్, అక్టోబర్ 25 : సెల్ ఫోన్లను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసిన బాధితులకు పట్టణ పోలీసులు వాటిని రికవరీ చేసి శుక్రవారం అందించారు. మొత్తం 16 సెల్‌ఫోన్లను డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అందించి మాట్లాడుతూ సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా సెలఫోన్లను దొరకబట్టినట్లు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 110 ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందించినట్లు పేర్కొన్నారు. సీఐ రాము, సిబ్బంది ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఎఫ్‌డీ బాండ్ అందిస్తున్న పదో తరగతి మిత్రులు

నడిగూడెం, అక్టోబర్ 25 : మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బండారు గురవయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో భార్య, ఇద్దరు కుమార్తెలు ఒంటరయ్యారు. విషయం తెలుసుకున్న గురువయ్య పదో తరగతి మిత్రులు.. రూ.50వేలు ఇద్దరు పిల్లల పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసి సంబంధిత బాండ్ పేపర్‌ను శుక్రవారం భార్య విజయకు అందించారు. కార్యక్రమంలో వీరబాబు, షేక్ నాగుల్‌మీరా, షేక్ రహీముద్దీన్, శ్రీను, సత్యం, సైదులు పాల్గొన్నారు.

నీటి నిల్వ లేకుండా చూసుకోవాలి : సురేందర్

మురికి గుంతలలో బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్న అధికారులు

నడిగూడెం, అక్టోబర్ 25: ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కోదాడ సబ్ యూనియన్ ఆఫీసర్ సురేందర్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆయన వెంట డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ అమర్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్ఎం సుజాత, ఆశలు సునీత, శ్రీలక్ష్మి, జీపీ వర్కర్ నాగరాజు పాల్గొన్నారు.

క్రైస్తవ పుస్తక ప్రదర్శన

క్రైస్తవ పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న పాస్టర్లు

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 25 : లెమెన్ ఇవాంజెలీకల్ ఫెలోషిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రైస్తవ పుస్తక ప్రదర్శనను జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో శుక్రవారం పాస్టర్లు డాక్టర్ ఎం.ప్రభుదాస్, సీహెచ్.సాల్మన్‌రాజు, పి.జాన్‌మార్క్ పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బిషప్ దుర్గం ప్రభాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈనెల 25నుంచి 29 ప్రదర్శన ఉంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో సూరపెల్లి డేవిడ్, ఎల్ఈఎఫ్ సభ్యులు, ఫాస్టర్లు మిట్టగడుపుల హాజారయ్య, ఇంజమూరి గాబ్రియేల్, జలగం జేమ్స్, బిషప్ ముల్లంగి జాకబ్‌రాజు, జె.రాజాబాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ అందజేత

స్టేషనరీ అందిస్తున్న మధు

చివ్వెంల, అక్టోబర్ 25 : మండల పరిధిలోని బండమీది చందుపట్ల ఎంపీపీఎస్, జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ సహకారంతో తెలంగాణ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్టేషనరీ అందించారు. కార్యక్రమంలో అనంతుల మధు, రామకృష్ణ, మహేశ్, చెరుకు నగేశ్, చినవెంకన్న, రవి, మధుసూదన్, నాగరాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

హుజూర్‌నగర్, అక్టోబర్ 25 : పట్టణంలోని 6వ వార్డుకు చెందిన పలువురు బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. వాటిని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న మంత్రి కార్యాలయంలో శుక్రవారం బాధితులకు పంపిణీ చేశారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్, అక్టోబర్ 25 : ఈనెల 31 నుంచి నవంబర్ 5వరకు జరుగనున్న ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ వారోత్సవాలను విజయవంత చేయాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, నాయకులు రాంబాబు, రాజారాం, సుందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి : సైదులు

కోదాడ రూరల్, అక్టోబర్ 25 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ నెల 26న జరుగనున్న కేబినేట్‌లో నిర్ణయం తీసుకోవాలని, పైసా ఖర్చులేని, భారం కాని పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు 30వరకు గడువు

మేళ్లచెర్వు/గరిడేపల్లి, అక్టోబర్ 25 : తెలంగాణ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న టెన్త్, ఇంటర్‌లో ప్రవేశానికి చివరి గడువును ఈ నెల 30 వరకు పొడిగించినట్లు మేళ్లచెర్వు, గరిడేపల్లి జడ్పీహెచ్ఎస్ సెంటర్ కోఆర్డినేటర్లు కె.వెంకట్‌రెడ్డి, షేక్ ఖాజా మొహీనుద్దీన్ , అసిస్టెంట్ కో ఆర్డినేటర్ శ్రీమన్నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో మానేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు మేళ్లచెర్వు 99897 87189, గరిడేపల్లి 63049 49238 నంబర్లను సంప్రదించాలని కోరారు.

'మై హోం' లో ముగిసిన గనుల భద్రతా వారోత్సవాలు

మేళ్లచెర్వు, అక్టోబర్ 25 : మండల కేంద్రంలోని మై హోం సిమెంట్ ఇండస్ట్రీస్ ఆవరణలో 39వ గనుల భద్రతా వారోత్సవాల ముగింపు సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సనంతకుమార్ గనుల భద్రతపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్లాంట్ హెడ్ శ్రీనివాస్‌రావు, తనిఖీ అధికారులు సన్యాసి నాయుడు, శివారెడ్డి, భానుప్రసాద్, విద్యాకిరణ్, చందు, మదన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

సాగర్ సిమెంట్స్‌లో బ్లడ్ క్యాంప్

మఠంపల్లి, అక్టోబర్ 25 : మండల కేంద్రంలోని సాగర్ సిమెంట్స్ పరిశ్రమ వ్యవస్థాపకుడు దివంగత సమ్మిడి వీరారెడ్డి జ్ఞాపకార్థం పరిశ్రమలో శుక్రవారం బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. దీన్ని పరిశ్రమ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎంవీ రమణా మూర్తి ప్రారంభించారు. కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు మెడికల్ ఆఫీసర్ శ్రీలక్ష్మి, వైద్య సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం : డాక్టర్ నాగిని

పాలకవీడు, అక్టోబర్ 25 : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చునని మండల వైద్యాధికారి నాగిని అన్నారు. మండలంలోని భవానీపురంలో గల దక్కన్ ఫ్యాక్టరీలో పనిచేసే పరిసర గ్రామాల మహిళలకు ఆరోగ్య రక్షణ చర్యలు, పరిశుభ్రత, పారిశుధ్యంపై శుక్రవారం అవగాహన కల్పించారు. దక్కన్ ఫ్యాక్టరీ వైస్ చైర్మన్ శ్రీనివాస రాజు, సీజీఎం నాగమల్లేశ్వరావు పాల్గొన్నారు.

జమిలీ ప్రతిపాదనను వ్యతిరేకించాలి : సీపీఎం

పాలకవీడు, అక్టోబర్ 25 : బీజేపీ ప్రభుత్వం చేస్తున్న జమిలీ ఎన్నికల ప్రతిపాదనను ప్రజలు వ్యతిరేకించాలని సీపీఎం మండల కార్యదర్శి అనంత ప్రకాశ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు పురుషోత్తంరెడ్డి, వెంకటేశ్వర్లు, నందయ్య, చెన్నయ్య వెంకన్న రామిరెడ్డి పాల్గొన్నారు.

మహా రుద్రాభిషేకం ఏర్పాట్లు పరిశీలన

హుజూర్‌నగర్, అక్టోబర్ 25 : ఈనెల 27వ తేదీన పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ ఉన్నత పాఠశాలలో జరగనున్న మహారుద్రాభిషేకం ఏర్పాట్లను ఎస్ఐ ముత్తయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వీఐపీ గేట్, పార్కింగ్ స్థలాలను పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు.

మహా పాదయాత్రకు మండల నాయకులు

నాగారం, అక్టోబర్ 25 : మాలల మహా పాదయాత్రకు మండలం నుంచి వివిధ గ్రామాల నాయకులు శుక్రవారం భద్రచాలానికి వెళ్లారు. వారిలో గోరంట్ల లక్ష్మయ్య, గొడిశాల అనిల్, చిలుకూరి చిరంజీవి, చిలుకూరి మణికుమార్, ఎల్లయ్య, వినోద్, శేఖర్, ఎలుక ప్రసాద్ ఉన్నారు.

పాదయాత్రకు వెళ్తున్న నాయకులు

పరాగ మంజరి

వస్త్ర విభాగంలో సరికొత్త డిజైన్

ఓయూ బొటనీ విభాగం ప్రాజెక్టు వర్క్‌లో భాగంగా ఆవిష్కరించిన మండల వాసి

అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయభాస్కర్‌రెడ్డి



పరాగ మంజరి నూతన డిజైన్

మఠంపల్లి, అక్టోబర్ 25 : మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అల్లం విజయ భాస్కర్‌రెడ్డి బొటనీ విభాగంలో సరికొత్త వస్త్ర డిజైన్ చేసి రికార్డు సృష్టించారు. పువ్వుల పుప్పొడిని వస్త్ర రూపకల్పనలో పొందుపర్చి పరాగ మంజరి అనే సరికొత్త డిజైన్ రూపొందించినట్లు ఓయూ ప్రకటించింది. ప్రసిద్ధి గాంచిన కలంకారి, పోచంపల్లి, ధర్మవరం, ఉప్పాడ సాంప్రదాయాలకు సమానంగా ఈ కొత్త డిజైన్‌ను ఓయూ తీసుకొచ్చింది. అద్భుతమైన దుస్తులు ఉత్పత్తి చేయడానికి ఈ డిజైన్ దోహద పడుతుందని బోటనీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయ భాస్కర్‌రెడ్డి తెలిపారు. దీన్ని హైదరాబాద్‌లోని ఘట్కేసర్‌కు చెందిన ఎంఎస్సీ విద్యార్థిని శివాని బేతతో కలిసి రూపొందించినట్లు పేర్కొన్నారు. అలంకార నమూనాల నుంచి తీసుకున్న ప్రత్యేకమైన ప్రేరణను, సహజమైన సూక్ష్మ మూలకాలను, వస్త్ర రూపకల్పనలో చేర్చడం ఇదే మొదటిసారి అని చెప్పారు. ఈ శాస్త్రీయ అంశాలను టెక్స్‌టైల్స్ డిజైన్లలో ఏకీకృతం చేయడం వల్ల పరాగ మంజరి గురించి భవిష్యత్‌లో పాఠ్య అంశాల్లో చేర్చడానికి తోడ్పడుతుందని వారు తెలిపారు. మందార, వేప, తులసి, తిప్పతీగ, తుమ్మ, ఉల్లి, కాకర, ఆరెంజ్, జొన్న, మొక్కజొన్న, ఖర్జూర, దోస పువ్వు ఇలా దాదాపు 70రకాల్లో పుప్పొడిని స్కాన్ చేసి ఆ స్కెలిటన్ నుంచి మోటిఫ్స్‌ను వెలుగులోకి తీసుకొచ్చి డిజైన్ తయారు చేసినట్లు పేర్కొన్నారు. ఈ అందమైన పరాగ రేణువుల నుంచి మోటిఫ్స్ డిజైన్‌గా తీసుకురావడానికి నాలుగు నెలల సమయం పట్టినట్లు చెప్పారు. మఠంపల్లి మండల వాసి ఇంతటి స్థాయికి ఎదగడాన్ని గర్వంగా భావిస్తూ మండల వాసులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

ప్రభుత్వ మద్దతు ధర పొందాలి : ఎమ్మెల్యే సామేల్

మద్దిరాల : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్

మద్దిరాల, అక్టోబర్ 25 : నాణ్యమైన ధాన్యం తెచ్చి కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని కుంటపల్లి గ్రామంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తాసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యానారాయణరెడ్డి, ఏపీఎం మైసయ్య ఉన్నారు.

కోదాడ రూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని గణపవరం, కూచిపూడి, బండపాలెం గ్రామాల్లో శుక్రవారం ఆయన పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఆర్ పద్మజ, ఆడిటర్ అబ్రహం, వైస్ చైర్మన్ బుడిగం నాని, డైరెక్టర్లు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసీల్దార్ సరిత ప్రారంభించారు. ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్, ఏపీఎం రామలక్ష్మి, పంచాయతీ సెక్రటరీ సతీశ్, అగ్రికల్చర్ అధికారి దేవప్రసాద్, సీసీ సాంబయ్య పాల్గొన్నారు.

పోలీస్ ఓపెన్ హౌజ్

విద్యార్థులకు ఆయుధాల గురించి వివరిస్తున్న పోలీసులు

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 25 : పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు శుక్రవారం పోలీస్ ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసుల విధులు, విధానాలు వివరించారు. ఆయుధ ప్రదర్శన చేసి శాంతి భద్రతల రక్షణలో వాటి వినియోగాన్ని వివరించారు. క్లూస్‌టీం, ఫింగర్ ప్రింట్స్ విభాగం, డాగ్ స్క్వాడ్ విధులు చెప్పారు. మహిళల రక్షణలో షీ టీమ్స్ ప్రాముఖ్యత